Au- 1
L - 6

# ఫారం-6

(చట్టం- 30/2013 లోనిసెక్షన్ 11(1) లోని సబ్ రూల్ -1 రూల్ 19 ప్రకారం)

## తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యు (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్,/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)

## ప్రాథమిక నోటిఫికేషన్

ఫైలు నెం. ఎఫ్/129/2015, తేది: 17 -12-2016.

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, **చిట్యాల** మండలం, **ఉరుమడ్ల** గ్రామములో భూమి విస్తీర్ణం ఎ. 7.08 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు యందుగల ఉదయ సముద్రము లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ (U.S.L.I.S) డి-3 ఎల్.యం.సి. కి.మీ. 0.000 నుండి 1.275 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1 ) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

రిక్విజేషన్ ఆథారిటీ లేఖ నెం. ఇ.ఇ./ఎ.యం.ఆర్.ఎస్.ఎల్.బి.పి./డి.2/డిబి/ఎ.ఇ.(టి)/జె.టి.ఓ/242-యం, తేది: 20.05.2016ను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్టు ఇ.ఐ.ఎ. చేయబడినది అని తెలిపినారు. కావున చట్టం 2013 లోని సెక్షన్ 6 (2) ప్రకారము ఎస్.ఐ.ఎ.ను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు జాయింట్ కలెక్టరు మరియు ఆదనపు జిల్లా మేజిస్ట్రేటు నల్లగొండ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 19, రెవిన్యూ (జె.ఎ. అండ్ ఎల్.ఎ), తేది: 11.02.2015 ప్రకారము ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, **చిట్యాల** మండలంలోని **ఉరుమడ్ల** గ్రామములో విస్తీర్ణం ఎ. 7.08 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

**మండలం: చిట్యాల** గ్రామం: **ఉరుమడ్ల**

| సర్వే నెం,/ భూమి స్వభావము హక్కు స్వభావము విస్తీర్ణము ( ఎ. గుం.) | భూసేకరణ విస్తీర్ణం (ఎ. గుం.) | పట్టాదారు (ప)/అనుభవదారు (అ) పేరు మరియు తండ్రి /భర్త పేరు | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 228 ఖుష్కి /పట్టా 0.06 | 0.06 | దోతి రాములు తం: మల్లయ్య | --- |
| | --- | దోతి వెంకులు తం: మల్లయ్య | --- |
| | --- | సాగర్ల మారయ్య తం: రాములు | --- |
| | --- | బొమ్మక్ శ్రవణ్‌కుమార్ తం: రాజలింగం | --- |
| 271 ఖుష్కి /పట్టా 1.38 | 1.38 | శ్రవణ్ కుమార్ తం: | --- |
| | --- | బొమ్మక్ లావణ్య భ: శ్రవణ్ కుమార్ | --- |
| | --- | గుత్తా వెంకట్‌రెడ్డి తం: జితేందర్‌రెడ్డి | --- |
| | --- | బొమ్మక్ ధీరజ్ కుమార్ తం: శ్రవణ్ కుమార్ | --- |
| | --- | ఆర్.డి. ఓ. నల్లగొండ. | --- |
| 272 ఖుష్కి /పట్టా 1.22 | 1.22 | గుత్తా చినవెంకట్‌రెడ్డి తం: | --- |
| | --- | గుత్తా శోభా భ: జితేందర్‌రెడ్డి | --- |
| | --- | గుత్తా వెంకట్‌రెడ్డి తం: జితేందర్‌రెడ్డి | --- |
| | --- | గుత్తా రాంరెడ్డి తం: జితేందర్‌రెడ్డి | --- |
| 275 ఖుష్కి/పట్టా 0.32 | 0.17 | పాలగాని స్వామి తం: | 60 బత్తాయి చెట్లు |
| | 0.15 | చిననర్సయ్య తం: స్వామి | --- |
| | --- | పాలగాని వెంకటమ్మ భ: సత్తయ్య | --- |
| | --- | పాలగాని రాజేష్ కుమార్ తం: సత్తయ్య | --- |
| | --- | పాలగాని ముత్తమ్మ భ: స్వామి | --- |
| | --- | పాలగాని స్వామి తం: వెంటయ్య | --- |
| | --- | పాలగాని చిననర్సింహ్మా తం: సత్తయ్య | --- |
| | --- | పాలగాని పెదనర్సింహ్మా తం: స్వామి | --- |
| 276 ఖుష్కి /పట్టా 1.29 | 1.29 | శ్రవణ్ కుమార్ తం: | --- |
| | --- | బొమ్మక్ శ్రవణ్ కుమార్ తం: రాజలింగం | --- |
| | --- | పాలగాని శ్రీశైలం తం: స్వామి | --- |

| | | | |
|---|---|---|---|
| | --- | పొలగాని రాజేష్ కుమార్ తం॥ సత్తయ్య | --- |
| | --- | బొమ్మక్ రోహిత్ కుమార్ తం॥ శ్రవణ్ కుమార్ | --- |
| | --- | మాధవరం రాఘవరావు తం॥ రామారావు | --- |
| 277 ఖుష్కీ /పట్టా 1.01 | 1.01 | వెంకటరాములు తం॥ | --- |
| | --- | నడపరాజు రామయ్య తం॥ ముత్తయ్య | --- |
| | --- | నడపరాజు శేఖర్ తం॥ వెంకట్రాములు | --- |
| | --- | నడపరాజు శ్రవణ్ కుమార్ తం॥ వెంకట్రాములు | --- |
| | 7.08 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్దరణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమంలోని సెక్షన్ (11) 1 ప్రకారం సంబంధిత భూ యాజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యెక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు ( భూ.సే.), ఏ.యం. ఆర్.పి, యూనిట్-4, జి.వి. గూడెం, నల్లగొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఏ.యం. ఆర్.పి, యూనిట్-4, జి.వి. గూడెం, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యాజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టరు నల్లగొండ గారికి లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే),
ఏ.యం. ఆర్.పి, యూనిట్.-4,
నల్లగొండ.

జిల్లా కలెక్టరు,
నల్లగొండ